విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పాన్ డబ్బా దగ్ధం

● బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

దగ్ధమైన పాన్ డబ్బాను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

మిర్యాలగూడ, జనవరి 19 : విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పాన్ డబ్బా దగ్ధమైన సంఘటన పట్టణంలోని ఈదులగూడలో శుక్రవారం చోటుచేసుకుంది. బాధితుడు జన్న పాల వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం.. పాన్ డబ్బాలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగడంలో అందులోని సామగ్రి పూర్తిగా కాలిపోయి రూ.3 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సంఘటనా స్థలానికి చేరుకొని దగ్ధమైన పాన్ డబ్బాను పరిశీలించారు. అనంతరం అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తానని బాధితుడికి హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ 16వ వార్డు ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు నందకిశోర్‌యాదవ్, జన్నపాల కిరణ్ ఉన్నారు.

ఈదయ్య కుటుంబానికి పరామర్శ

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని 16వ వార్డుకు చెందిన పగడాల ఈదయ్య(60) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఈదయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు నందకిశోర్‌యాదవ్, సోమయ్య, పెద్దులు, పగిడి రామలింగయ్యయాదవ్, జన్నపాల కిరణ్ ఉన్నారు.

వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

● మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడలో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 19 : లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వర్షిత ఆస్పత్రిలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ, మలక్‌పేట యశోద ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని లయన్స్‌క్లబ్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పేదలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సామాజికవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి పేదలకు మరిన్ని సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఉచిత క్యాన్సర్, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేశారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ అధ్యక్షుడు కర్నాటి రమేశ్, ఆస్పత్రి ఎండీ కూటాల రాంబాబు, లయన్స్ క్లబ్ కార్యదర్శి లింగయ్య, కోశాధికారి బాబూరావు, సీనియర్ లయన్స్ ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కేవన్ ప్రసాద్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ

కొండమల్లేపల్లి : దేవరకొండ లయన్స్ ఆధ్వర్యంలో జీఎస్‌టీ జిల్లా కో ఆర్డినేటర్ పీజేఎం లయన్ దశరథ జెల్లా ఆర్థిక సాయంతో దేవరకొండలోని సాయిబాబా ఆలయం వద్ద భిక్షాటన చేస్తున్న 20 మంది పేదలు, వృద్ధులకు లయన్స్ మిత్ర అధ్యక్షుడు అంకం చంద్రమౌళి దుప్పట్ల శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి లయన్ కూరెళ్ల కృష్ణాచారి, కోశాధికారి లయన్ మాకం మహేశ్, ఏలె యాదయ్య, చేరుపల్లి జయలక్ష్మి, మోర ఆశోక్, చిలువేరు శ్రీనివాసులు, పగిడిమర్ర రఘురాములు, భీష్మాచారి, మాదిరెడ్డి సంధ్యారెడ్డి, గాజుల రాజేశ్, శ్యాంసన్, ఆర్. శ్రీనివాసులు, పి. సత్యమూర్తి, ఈ. రాములు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

హాలియా జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సస్పెన్షన్

హాలియా, జనవరి 19 : హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ప్రిన్సిపాల్ కొద్ది కాలంగా తన పట్ల దురుసుగా వ్యవహరిస్తున్నాడని ఓ మహిళా లెక్చరర్ గత ఏడాది ఆగస్టులో హాలియా పోలీస్‌స్టేషన్‌లో, ఇంటర్ బోర్డు కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. దీనిపై గత ఏడాది నవంబర్ 4న వరంగల్ డీఐఓ విచారణ నిర్వహించి నివేదికను ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులకు అందజేశారు. అయితే.. విచారణ నిర్వహించి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంతో సదరు లెక్చరర్ రెండ్రోజుల క్రితం ఇంటర్ బోర్డు నూతన కార్యదర్శిని కలిసి తనకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ గతంలో, ఇటీవల ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘం నాయకులు ఆందోళన చేశారు. అన్ని విషయాలను పరిశీలించిన ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు ప్రిన్సిపాల్ విజయనాయక్‌ను సస్పెండ్ చేస్తూ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రిన్సిపాల్ సస్పెండ్ పట్ల విద్యార్థి సంఘం నాయకులు, కళాశాల విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

లెక్చరర్ సంజీవరెడ్డిపై బదిలీ వేటు

హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు లెక్చరర్‌గా పని చేస్తున్న సంజీవరెడ్డిపై క్రమశిక్షణ చర్యల కింద బదిలీ వేటు పడింది. ఆయనను జోగులాంబ గద్వాల్ జిల్లాలోని గట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ చేస్తూ ఇంటర్ బోర్డు ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు అధ్యాపకుడు సంజీవరెడ్డి తనను దుర్భాషలాడి అవమానపర్చాడని, అధ్యాపకుల్లో గ్రూపు రాజకీయాలు చేస్తూ ఎలక్ట్రానిక్, ఈ పేపర్ ప్రచురణను ఆహ్వానించాడని కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్ బోర్డు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద లెక్చరర్ సంజీవరెడ్డిని బదిలీ చేశారు.

రమేశ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి, జనవరి 19 : నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన జిల్లా కోర్టు అటెండర్ చిక్కుళ్ల రమేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శుక్రవారం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పి సానుభూతి తెలిపారు. ఆయన వెంట మేకల కరుణాకర్ రెడ్డి, నడింపల్లి నరేశ్, మహేశ్ ఉన్నారు. అలాగే డిస్ట్రిక్ అండ్ సెషన్స్ జడ్జి తిరుపతి రమేష్ మృతదేహానికి నివాళులు అర్పించారు.

ఘనంగా యోగి వేమన జయంతి

కొండమల్లేపల్లిలో అంధ పాఠశాలలో వేమన పద్యాల పుస్తకాన్ని అందజేస్తున్న త్రైతసిద్ధాంతం ప్రబోధ సేవా సమితి సభ్యులు

నార్కట్‌పల్లి, జనవరి 19 : యోగి వేమన జయంతిని స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వేమన చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. విద్యార్థులు సామూహిక వేమన పద్యాలను నిరాఘటంగా పటించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పుచ్చకాయల వెంకట్ రెడ్డి, డైరెక్టర్ పుచ్చకాయల సునీత, పానుగంటి రాఘవేంద్ర, మనోహర, శ్రీనివాస్, సురేశ్, వెంకట్, జాస్మిన్, లక్ష్మి, మంజుల, వనజ, శోభ, సన, శిరీష, నాగలక్ష్మి, శోభ, రేవతి, హిమబిందు, కల్యాణి, మంజుల, చైతన్య, జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులకు వేమన పుస్తకాలు

కొండమల్లేపల్లి : త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక నల్లగొండ వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, బధిరుల పాఠశాల, సాయి సిద్ధార్థ స్కూల్, గౌతమి, రెయిన్ బో, కృష్ణవేణి, సంస్కృతి, పాఠశాలలో శుక్రవారం వేమన పద్యాల పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో వేదిక జిల్లా అధ్యక్షుడు పగిడి మర్రి వెంకటేశం, మేకల చంద్రమౌళి,మేకల చక్రధర్, పరమేశ్, దైద శ్రీను, జంగయ్య, కవిత, శ్వేత పాల్గొన్నారు.

దొంగతనాల నియంత్రణకు పటిష్ట నిఘా

● ఎస్పీ చందనా దీప్తి

నీలగిరి, జనవరి 19 : జిల్లాలోని దొంగతనాల నియంత్రణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ చందనాదీప్తి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, కాలనీ, ఇంటి పరిసరాలు, దుకాణాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే ఏదైనా సంఘటన జరిగితే వెంటనే సంబంధిత వ్యక్తుల కదలికలపై తగు చర్యలు తీసుకునేందుకు వీలుటుందని పేర్కొన్నారు. జైలు నుంచి విడుదలైన నిందితులపై జేఆర్ఎంఎస్(జైల్ రిలీజింగ్ మానిటరీ సిస్టమ్) ద్వారా ప్రతి నేరస్తుడిని కదలికలపై నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

కబడ్డీ పోటీల్లో జడ్పీ హైస్కూల్ విద్యార్థుల సత్తా

కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

తిరుమలగిరి(సాగర్), జనవరి 19: రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన కోమళ్ల ధనుశ్, పానుగోతు నాగరాజు ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం కె.శ్రీనివాస్, పీఈటీ ఎ.సునీత తెలిపారు. శుక్రవారం విద్యార్థులను వారు అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 16 నుంచి 18 వరకు జనగాంలోని ధర్మకంచలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో ఈనెల 24 నుంచి 28 వరకు జార్ఖండ్‌లో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నోవా, రెడ్యానాయక్, వినయ్‌కుమార్, పార్వతమ్మ, భాను, మధుసూదన్, విజయ్ భాస్కర్‌రెడ్డి, రాహెల్‌కుమారి, శశిధర్‌రెడ్డి, చంద్రకళ, మోతీలాల్, వెంకటేశ్వర్లు, లచ్చిరాం, నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

హాలియా, జనవరి 19 : జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20,21 తేదీల్లో జిల్లా కేంద్రంలోని పోలీస్ అడిటోరియంలో 'మాదక ద్రవ్యాల వ్యసనం దానిని నియంత్రించడం' ఎలా అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించనున్నట్లు ఎస్ఐ శోభన్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనే విద్యార్థులను ఆరు వర్గాలుగా విభజించినట్లు ఆయన తెలిపారు. ప్రైమరీ స్కూల్ 2,3,4, అప్పర్ ప్రైమరీ స్కూల్ 5,6,7 హైస్కూల్ 8,9,10 సెకండరీ స్కూల్ 11,12, డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా, పీజీ విద్యార్థులు వేర్వేరుగా ఒక్కొక్క కేటగిరిలో ఒక అబ్బాయి ఒక్క అమ్మాయిని ఎంపిక చేసి ఆయా పాఠశాలల యాజమాన్యాలు పోటీ పరీక్షకు పంపించాలని ఆయన సూచించారు. వివరాలకు 9949451072, 8712670221 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు

చిట్యాల/ కొండమల్లేపల్లి/ జనవరి 19 : ఈ నెల 19,20 తేదీల్లో రెండ్రోజులు ప్రత్యేక ఓటరు నమోదును నిర్వహిస్తున్నట్లు చిట్యాల, కొండమల్లేపల్లి , చందంపేట, నేరేడుగొమ్ము ఎంపీడీఓలు లాజర్, బాలరాజరెడ్డి, రాములునాయక్, ఝాన్సీలక్ష్మి శుక్రవారం వేర్వేరు ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ హరిచందన దాసరి సూచన మేరకు నిర్వహిస్తున్న ఈ క్యాంపెయిన్‌లో మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌ల్లో బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. కొత్త ఓటరు నమోదు, పేరు, చిరునామా మార్పు తదితర సవరణలు చేసుకోవచ్చునని ఆయన వివరించారు. మండలంలోని అయా గ్రామాల్లో శని, అదివారం బూత్ లెవల్ అధికారులు(బీఎల్ఓ) పోలింగ్ కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని పేరొకన్నారు.

శాలిగౌరారం ప్రాజెక్టు మరమ్మతు పనులను త్వరలో పూర్తి చేస్తాం

● నీటి పారుదల శాఖ ఈఈ విజయ్‌కుమార్

శాలిగౌరారం ప్రాజెక్టును పరిశీలిస్తున్న నీటిపారుదల శాఖ ఈఈ విజయ్‌కుమార్, అధికారులు

శాలిగౌరారం, జనవరి 19: శాలిగౌరారం ప్రాజెక్టు మరమ్మతు పనులు త్వరలో పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని నీటిపారుదల శాఖ ఈఈ విజయ్‌కుమార్ అన్నారు. ప్రాజెక్టు ఆయకట్టు కింద ఫీడర్ చానల్(పంటకాల్వలు)శుక్రవారం పరిశీలించిన అనంతరం శాలిగౌరారం ప్రాజెక్టును డీఈ సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ప్రాజెక్టు మరమ్మతుల కోసం గత ప్రభుత్వం రూ.5.10 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందేనన్నారు. అట్టి పనులు ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. ఆయకట్టు రైతుల ప్రయోజనాల దృశ్యా సాగుకు ఇబ్బంది కలుగకుండా దశల వారీగా పనులు పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రాజెక్టు మరమ్మతు కోసం మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం చేశారనడం అవాస్తవమన్నారు. పనులు ఇంకా చేయాల్సి ఉందన్నారు. వీరి వెంట ఏఈలు రాములు, అమర్‌కుమార్, రైతు సంఘం ప్రతినిధి చామల వెంకటరమణారెడ్డి ఉన్నారు.

రామ మందిరం పేరుతో బీజేపీ ఓట్ల రాజకీయం

● సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం

మర్రిగూడ,జనవరి 19 :అయోధ్య రామ మందిరం పేరుతో మతాన్ని ప్రోత్సహిస్తూ బీజేపీ ఓట్ల రాజకీయం చేస్తున్నదని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు.స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ఆ పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో నిరుద్యోగం, పేదరికం,మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించకుండా లౌకిక వాదానికి భంగం కలిగేలా మోదీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. జిల్లాలో నిర్మిస్తున్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే జిల్లా పూర్తిగా సస్యశ్యామలంగా మారుతుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తున్నద న్నారు. బుర్ర శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షం రెడ్డి, సహాయ కార్యదర్శి బూడిద సురేశ్, నాయకులు ఆకుల రఘుమయ్య, ఎరుకల నిరంజన్, కొన్‌రెడ్డి గిరి, బాలకిషన్, కొమరయ్య, నర్సింహ,రవి పాల్గొన్నారు.

బీసీల కుల గణన చేపట్టాలని వినతి

బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేస్తున్న లింగంగౌడ్

మిర్యాలగూడ, జనవరి 19 : రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి ఆయన హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నప్పటికీ వారికి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలు దఫాలుగా బీసీ రిజర్వేషన్లను 44 శాతం, 34శాతం కల్పించినప్పుడు బీసీ కులాల లెక్కలు లేకపోవడంతో న్యాయస్థానాలు పెంచిన రిజర్వేషన్లు చెల్లవని తీర్పునిచ్చాయన్నారు. ప్రభుత్వం వెంటనే బీసీ కులగణన చేపట్టి వారికి న్యాయం చేయాలన్నారు.

పాగిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్‌కు భూముల సర్వే

గవ్వలసరి వద్ద అటవీ భూములను గుర్తిస్తున్న అధికారులు

చందంపేట, జనవరి 19: మండలంలో చేపట్టనున్న పొగిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి అధికారులు శుక్రవారం భూ సర్వే చేపట్టారు. ఇరిగేషన్ ఈఈ శ్రీనాథ్‌తో అటవీ శాఖ, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా అటవీ భూములను సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ మేరకు అటవీ ప్రాంత భూమిలో లిఫ్ట్ నిర్మాణానికి చేపట్టేందుకు అవకాశం ఉందో నిర్ధారించేందుకు సర్వే చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఈఈ శ్రీనాథ్ మాట్లాడుతూ పొగిళ్ల చేపట్టబోయే లిఫ్ట్ నిర్మాణానికి సంబంధించి అటవీ భూములను గుర్తించి హద్దులను గుర్తించినట్లు చెప్పారు. లిఫ్ట్ పూర్తయితే ఈ ప్రాంతంలో సాగు నీటి ఇబ్బందులు తీరుతాయన్నారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీరాములు, డీఈ మనోహర్, తాసీల్దార్ రాములు, ఎఫ్ఆర్ఓ భాస్కర్, సెక్షన్ ఆఫీసర్ రాగ్యానాయక్, ఏఈ శివరాజ్, సర్పంచ్ రోజారవినాయక్, వెంకటయ్య, రాము పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

నేరేడుగొమ్ము(చందంపేట), జనవరి 19: నేరేడుగొమ్ము మోడల్ స్కూల్‌లో 6,10వ తరగతి ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డి.సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో వంద సీట్లకు,7,8,9,10 తరగతులలో మిగిలిపోయిన సీట్ల భర్తీకి ఫిబ్రవరి 2 లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

జాతీయ బాలికా వారోత్సవాలు నిర్వహించాలి

నీలగిరి, జనవరి 19: ఈనెల 24న జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని ఉన్నత పాఠశాలలు, కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలు, గురుకులాల్లో వారోత్సవాలు నిర్వహించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో బాలికలకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, సంతకాల సేకరణ, ప్రతిజ్ఞ, గ్రామ సభలు, వాల్‌పోస్టర్లు, ఆటల పోటీలు, బాలికల ఆరోగ్యం-పోషక ఆహారంపై అవగాహన, మొక్కలు నాటడం, బేటీ బచావో-బేటీ పడావోపై కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. విజేతలకు కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

సోషల్ ఆడిట్ బృందం పర్యటన

మిర్యాలగూడ రూరల్, జనవరి19 : మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో చేపట్టిన పనులు, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించేందుకు 23 మంది సభ్యులతో కూడిన సోషల్ ఆడిట్ బృందం శుక్రవారం మండలం పరిషత్ కార్యాలయానికి చేరుకున్నది. మండలంలోని 46 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు చేయించే ఫీల్డ్ అసిస్టెంట్ల నుంచి రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. రికార్డుల్లో పొందుపర్చిన పనులను గుర్తించి బృందాలుగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించనున్నట్లు సోషల్ ఆడిట్ జిల్లా కోఆర్డినేటర్ గంగరాజు వెల్లడించారు. పనుల పరిశీలన గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల: క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్మన్ వెంకట్‌రెడ్డి

చిట్యాల, జనవరి 19 : నల్లగొండ జిల్లా ఫొటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ 2024 క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి శుక్రవారం చిట్యాలలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయ్యన్న, సహాయ కార్యదర్శి ముప్ప సుఖేందర్‌రెడ్డి, ఆవుల ఆనంద్, కూరాకుల సుధీర్, నల్ల నర్సిరెడ్డి, దేశబోయిన నర్సింహ పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐకి గడువులోగా బియ్యం అందించాలి

● డీఎస్ఓ వెంకటేశ్వర్లు

మాల్, జనవరి 19 : రైస్ మిల్లుల యజమానులు గడువు లోగా బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందించాలి జిల్లా పౌర సరఫరాల అధికారి వి.వెంకటేశ్వర్లు సూచించారు. చింతపల్లి మండలంలోని రైస్ మిల్లులను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి రోజు మిల్లింగ్ చేసి టార్గెట్‌ను పూర్తి చేసి పంపించాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అలాగే చింతపల్లిలోని చౌక ధరల దుకాణం నంబర్ 32ను ఆర్ఐ ఎండీ హబీబ్ తనిఖీ చేశారు. డీలర్ అథరైజేషన్‌ను పరిశీలించారు. మండలంలోని డీలర్లు సమయ పాలన పాటిస్తూ బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు ఉన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

సమావేశంలో పాల్గొన్న మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్

కట్టంగూర్, జనవరి 19: కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు పబ్బు వెంకన్న అధ్యక్షతన శుక్రవారం కట్టంగూర్‌లోజరిగిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని సూచించారు. సమావేశంలో పార్లమెంట్ విస్తరిక్ అఖిల్ మీర్జా, అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ, కో కన్వీనర్ ప్రభాకర్‌రావు, నాయకులు కార్యదర్శి మాస శ్రీనివాస్, గోలి ప్రభాకర్, కోమటి భాస్కర్, పులకరం శంకర్,గున్నాల నాగరాజు, కారంపూడి సాయికుమార్, బొడ్డుపల్లి అంజి. నాగరాజు, నవీన్, వినోద్, కృష్ణ, వెంకటాద్రి, యాదయ్య, ఓరుగంటి హరిబాబు, నర్సింహ పాల్గొన్నారు.

మహిళా చట్టాల అమలులో కేంద్రం విఫలం

● ఏఐఎఫ్‌డీడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు సైదమ్మ

మిర్యాలగూడ రూరల్, జనవరి 19 : మహిళా చట్టాల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు వస్కుల సైదమ్మ విమర్శించారు. శుక్రవారం మండలంలోని యాద్గార్‌పల్లిలో నిర్వహించిన ఏఐఎఫ్‌డీడబ్ల్యూ జిల్లా కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మాతృస్వామిక వ్యవస్థ నుంచి పితృస్వామిక వ్యస్థగా మారిన సమాజంలో రోజు రోజుకూ మహిళల భద్రత కొరవడిందని, మహిళలపై లైంగికదాడులు పెరిగాయని ఆరోపించారు. మహిళా చట్టాల అమలుకు మహిళా సమాఖ్య ఉద్యమిస్తుందన్నారు. సమావేశంలో సుఖన్య, మౌనిక, రమణ, ఆమని, యాదమ్మ, లింగమ్మ, కరుణ పాల్గొన్నారు.

కాలుష్య జలాలను పంపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

చిట్యాల, జనవరి 19 : వట్టిమర్తిలోని వావిళ్లబాయి కుంటలోకి కాలుష్య నీరు పంపుతున్న వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్ డిమాండ్ చేశారు. సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో బొలుగూరి లింగయ్య, దేశగాని బాలరాజు, మేకల బిక్షం, చిన్న వెంకన్న, సత్తయ్య, దేవేందర్ తదితరులు శుక్రవారం కుంట పరిశీలించి మాట్లాడుతూ కాలుష్య నీటిని వదలడం వల్ల కుంటలోని నీరు కాలుష్యం బారిన పడి ఆ నీటిని సేవించిన జీవాలకు జబ్బులు సోకి మరణిస్తున్నాయని ఆరోపించారు.

మహిళా సాధికారితపై అవగాహన

చిట్యాల, జనవరి 19 : చిట్యాలని సంతోషనగర్‌లో గల అంగన్ వాడీ-2 సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా సాధికారితపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారితపై అవగాహన కల్పించి, ఆడపిల్లలను బతుకనివ్వాలి, ఆడపిల్లలను చదవనివ్వాలని తల్లులకు తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అరుణ, గర్భిణులు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

నార్కట్‌పల్లి : యువతకు క్రికెట్ కిట్ల పంపిణీలో పాల్గొన్న చల్లా తేజ

నార్కట్‌పల్లి, జనవరి 19: యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ యువ నాయకుడు చల్లా తేజ అన్నారు. మండలకేంద్రంలోని హమాలీ వాడలోని శుక్రవారం యువకులకు క్రికెట్ కిట్లు అందజేశారు. అంతకు ముందు హమాలీ వాడకు చెందిన నర్సింహ మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనవెంట మట్టిపల్లి శ్రీను, మేడబోయిన రాంబాబు, బొబ్బలి శాంతి రెడ్డి ఉన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

గుర్రంపోడ్ : క్రీడల్లో యువత రాణించాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెలగపురి కరుణాకర్‌రావు అన్నారు. మండలంలోని నడికూడ గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.క్రీడా పోటీలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత క్రీడల్లో రాణించి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎండీ సత్తార్, ఎంపీటీసీ కలకొండ అనితాకళ్యాణ్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం సహాయ కార్యదర్శిగా నరేంద్రచారి

మిర్యాలగూడ టౌన్, జనవరి19 : విశ్వబ్రాహ్మణ సంఘం మండల సహాయ కార్యదర్శిగా కాల్వపల్లి గ్రామానికి చెందిన బంగారు నరేంద్రచారిని నియమించారు. శుక్రవారం స్థానికంగా నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో మండలాధ్యక్షుడు సిరసనగండ్ల ఈశ్వరాచారి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వరాచారి మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడాలని సూచించారు. ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణులను ఆదుకోవాలని కోరారు. పట్టణంలో భూమి పూజకే పరిమితమైన జయశంకర్‌సార్ విగ్రహాన్ని త్వరలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాడోజు శ్రీనివాసచారి, బైరోజు రవీంద్రచారి, రాజుపేట రామబ్రహ్మచారి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం చేయాలి : ఎంఈఓ

కట్టంగూర్, జనవరి 19 : తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించి బలోపేతానికి కృషి చేయాలని ఎంఈఓ మేక నాగయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని ముత్యాలమ్మగూడెం ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులతో పాఠాలు చదివించారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ తదితరులున్నారు.

అంధుడి కుటుంబానికి నిత్యావసరాలు అందజేత

కట్టంగూర్, జనవరి 19 : కల్మెర గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వేములకొండ సోమయ్య పుట్టుకతో అంధుడు. దాంతో ఆర్థిక ఇబ్బందుల పడుతుండడంతో సమిష్టి ఫౌండేషన్ సభ్యులు సోమవారం సోమయ్యను పరామర్శించారు. 25 కిలోల బియ్యం, 14 రకాల నిత్యావసర సరుకులతో పాటు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గోగు బాల సైదులు, యాదగిరి, సందీప్, ఉపేందర్, శివ, రాజు, నర్సింహ, సైదులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
R SRIKANTHA, S/o. YADAGIRI, Occupation: Govt. Employee Address: Sharanya Green Homes, Miryalaguda, Nalgonda, have changed my name to RASAMALLA SRIKANTH, S/O.RASAMALLA YADAGIRI.
NLG-

CHANGE OF NAME
GANJI NARASIMHA SWAMY, S/o. SATYA NARAYANA, Occupation: Business, Address: Vemulapally, Nalgonda, have changed my name to GANJI NARSIMHA S/O.GANJI SATHYAM.
NLG-

EDUCATION
★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

కావలెను
★మన పట్టణంలో కొత్తగా స్థాపించిన బ్రాంచ్ నందు పని చేయుటకు ఇంటర్, డిగ్రీ, బి.టెక్, PG చదివిన అభ్యర్థులు కావలెను. వర్క్ ఫ్రం హోం కలదు. సెల్: 9640248588, 9365043965.
NTW-323056

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059